ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.17.02.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలోని పంటలకు ప్రణాళికాబద్ధంగా వివిధ నీటిపారుదల ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

2. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణకు పెద్ద ఎత్తున నిధులు, ప్రాజెక్టులు కేటాయించారని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు.

3. వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల సమస్య నుండి దృష్టిని మళ్లించడానికి కాంగ్రెస్, బిజెపి ఇద్దరు రాజకీయ నాటకం నడుపుతున్నారని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కె. కవిత తీవ్రంగా విమర్శించారు.

4. హైదరాబాద్ లో సైబర్ భద్రతపై షీల్డ్ 25 పేరుతో రేపటి నుంచి రెండు రోజుల సదస్సును తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, SCSC కలిసి నిర్వహిస్తున్నాయి.

**CM:**

రాష్ట్రంలోని పంటలకు ప్రణాళికాబద్ధంగా వివిధ నీటిపారుదల ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల పంటల్లో తలెత్తే సమస్యలను ముందుగానే గమనించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని సీనియర్ నీటిపారుదల అధికారులను కూడా ఆయన హెచ్చరించారు. క్రమం తప్పకుండా క్షేత్ర పరిశీలన నిర్వహించాలని, భూమి పరిస్థితిని అంచనా వేయాలని, తదనుగుణంగా పరిష్కారాలను అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా, పంటలు ఎండిపోకుండా ఉండటానికి తగినంత నీరు సరఫరా చేయడానికి అన్ని

చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈరోజు బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జలాశయాల నీటి నిల్వ, పంటలకు నీటి విడుదలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.

## KISHAN REDDY:

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణకు పెద్ద ఎత్తున నిధులు, ప్రాజెక్టులు కేటాయించారని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో మౌలిక సదుపాయాల నిర్మాణానికి, సామాజిక-ఆర్థిక అభ్యున్నతికి, తెలంగాణ సమగ్ర అభివృద్ధికి స్థిరంగా ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి ఇటీవల చేసిన ప్రసంగంలో ప్రతిపక్ష పార్టీలు నివ్వెరపోయేలా రాష్ట్రంలో వివిధ రంగాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్ఫుటం చేశారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణకు కేటాయించిన భారీ నిధులు, ప్రాజెక్టులను వెల్లడించారన్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం మిత్రా పథకం కింద వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటుకు అనుమతి ఇచ్చిందని, అలాగే ఎస్ఐసీడీ కార్యక్రమం కింద 2 వేల 361 కోట్ల రూపాయల వ్యయంతో జహీరాబాద్ ఇండస్ట్రియల్ నోడ్ అభివృద్ధిని కూడా మంజూరు చేసిందని కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమ ట్వీట్టర్ లో తెలిపారు.

## KAVITHA:

వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల సమస్య నుండి దృష్టిని మళ్లించడానికి కాంగ్రెస్, బిజెపి ఇద్దరు రాజకీయ నాటకం నడుపుతున్నారని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కె. కవిత తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన కులగణన లోని లోపాల నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ లు ఉద్దేశపూర్వకంగా ఈ చర్యకు దిగారని విమర్శించారు. “తప్పుడు బిసి జనాభా గణనను సరిదిద్దే బదులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిసి అంటూ చర్చను లేవనెత్తే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దీనికి ప్రతిస్పందనగా, బండి సంజయ్ రాహుల్ గాంధీ మతాన్ని

ప్రశ్నిస్తున్నారని కవిత అన్నారు. హైదరాబాద్ శివారులోని ఎర్రవల్లిలో ఈరోజు కవిత మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ హక్కుల కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని దానిని బీజెపి కేంద్రంలో ఆమోదించాలని డిమాండ్ చేశారు.

**SAND**

అక్రమ ఇసుక రవాణాను అరికట్టడానికి కఠినంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇసుక రీచ్ లలో అనధికార కార్యకలాపాలను అరికట్టడానికి రీచ్‌లలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆయన జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. అదనంగా ఇసుక తరలించడం, ఓవర్‌లోడ్ చేయడం, అక్రమ ఇసుక రవాణా చేయడం వంటి కార్యకలాపాలను అరికట్టడానికి దాడులు నిర్వహించాలని ముఖ్యమంత్రి విజిలెన్స్ బృందాలను ఆదేశించారు.

**బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం**

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్ తెలిపారు. జిల్లాలోని రెబ్బెన మండలం వంకులం బాలికకు జిల్లా కేంద్రంలోని రాజంపేటకు చెందిన అబ్బాయికి వివాహం జరగాల్సి ఉండగా 1098కు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి వివాహాన్ని ఆపారు. బాలికను సఖి సెంటర్ కు తరలించి, అక్కడ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు.

సౌండ్ బైట్ ... సంరక్షణ అధికారి మహేష్

పిటిసి, ఆసిఫాబాద్

**KCR:**

భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పుట్టిన రోజును పార్టీ శ్రేణులు ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు బాణాసంచా పేల్చారు. స్వీట్లు పంపిణీ చేశారు. కొందరు BRS నాయకులు చంద్రశేఖర్ రావు కోసం దేవాలయాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చంద్రశేఖరరావు జన్మదిన ప్రధాన కార్యక్రమం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి BRS పార్టీ కార్యనిర్వహణాధికారి తారక రామారావు హాజరయ్యారు, నాయకులు కేక్ ను కట్ చేసి సంబరం జరుపుకున్నారు. పార్టీ సభ్యులు, కార్యకర్తల కోసం చంద్రశేఖర్ రావు జీవితం, విజయాలపై ఒక డాక్యుమెంటరీని ప్రదర్శించారు.

**TGCSB:**

హైదరాబాద్ లో సైబర్ భద్రతపై రేపటి నుంచి రెండు రోజుల సదస్సును నిర్వహిస్తారు. షీల్డ్ 25 పేరుతో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, SCSC కలిసి ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి. ఈ సదస్సులో సుప్రసిద్ధ న్యాయ నిపుణుడు భవస్ రిబ్బు కీలక ఉపన్యాసం చేయనున్నారు. శాంతి భద్రతల అమలులో కృత్రిమ మేధా వినియోగం మొదలైన ఆధునిక పోలీసింగ్ అంశాలపై కూడా ఆయన ప్రసంగిస్తారని ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ సదస్సులో సాంకేతిక, చట్టం అమలు, విధాన రూపకల్పన నిపుణులు కూడా పాల్గొంటారు. ఈ సదస్సులో 40 మంది వక్తలు పాల్గొంటారు. 15 సెషన్లు, 10 చర్చా గోష్టులు, 5 కార్యశాలలు జరుగుతాయి.

**RAMZAN:**

రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులు మార్చి 2వ తేది నుంచి సాయంత్రం 4 గంటలకు తమ కార్యాలయాల నుండి బయటకు వెళ్లి ప్రార్థనలు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న అన్ని ప్రభుత్వ ముస్లిం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ ఉద్యోగులు వచ్చే నెల 2 నుండి మార్చి 31 వరకు సాయంత్రం 4

గంటలకు తమ కార్యాలయాల నుండి బయటకు వెళ్లడానికి అనుమతి లభించింది. అయితే, ఎప్పుడైనా అత్యవసర పరిస్థితి ఏర్పడి ఉద్యోగుల హాజరు తప్పనిసరి అయినప్పుడు, వారు విధులకు హాజరు కావాల్సి ఉంటుందని ఆ ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది.

COCKFIGHT:

కొన్ని రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్‌లోని టోల్కట్టా గ్రామంలోని ఫామ్‌హౌస్ లో కోడి పందాలు నిర్వహించిన కేసుకు సంబంధించి సైబరాబాద్ పోలీసులు జారీ చేసిన నోటీసులకు BRS ఎమ్మెల్సీ పి. శ్రీనివాస్ రెడ్డి  స్పందించారు. ఫామ్ హౌస్ తనదేనని, అయితే ఆ స్థలాన్ని రమేష్ అనే వ్యక్తికి లీజుకు ఇచ్చానని తనకు జారీ చేసిన నోటీసుకు సమాధానంగా ఆయన చెప్పారు. ఈ కోడి పందాలపై తనకు ఎలాంటి సంబంధం గురువారం మొయినాబాద్ పోలీసులు జారీ చేసిన నోటీసుకు తన న్యాయవాది ద్వారా ఎమ్మెల్సీ  తన వివరణ పంపారు.

నిర్మల్

విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.  ఈరోజు సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదిలో విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి జవాబులు తెలుసుకున్నారు.

పిటిసి నిర్మల్ జిల్లా

**మహబూబాబాద్ జిల్లా**

**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కాలేజ్ ను, మహాత్మ జ్యోతి రావు పూలే బాలికల హాస్టల్ ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరచడానికి సబ్జెక్టుల వారిగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.**

**పిటిసి, మహబూబాబాద్**